**Telugu**

# *The Spoken Word*

*by*

*WILLIAM MARRION BRANHAM*

# బిలాము సిద్ధాంతము

# (THE DOCTRINE OF BALAAM)

పలుకబడిన మాటయే మూలవిత్తనం

# బిలాము సిద్ధాంతము
## (THE DOCTRINE OF BALAAM)

ప్రకటన 2:14. "అయినను నేను నీ మీద కొన్ని తప్పిదములు మోపవలసియున్నది. అవేవనగా విగ్రహములకు బలి యిచ్చిన వాటిని తినునట్టును జారత్వము చేయునట్లును, ఇశ్రాయేలీయులకు ఉరి యొడ్డుమని బాలాకునకు నేర్పిన బిలాము బోధను అనుసరించువారు నీలో ఉన్నారు."

ఇప్పుడు మీరు నీకొలాయితుల క్రమమును మాత్రము సంఘములో ఉంచుకొననేరరు. అదే సమయములో ఈ సిద్ధాంతమును కూడా అనుమతించలేరు. మీరు చూడండి, మీరు దేవుని వాక్యమును దూరపరచి, ఆరాధించుటకు ఆధారమైన పరిశుద్ధాత్మ కదిలింపును త్రోసివేసినయెడల, (నన్ను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెనని వ్రాయబడియున్నది.) వేరు రకమైన ఆరాధనను దీనికి బదులుగా ప్రజలకివ్వవలసియున్నది. బదులుగా లేక మారుగా అనిన అది బిలామీయమును సూచించును.

క్రొత్త నిబంధనలో బిలాము సిద్ధాంతమేమై యున్నదని మనము గ్రహించవలయునన్న, మనము వెనుకకు వెళ్లి పాత నిబంధన సంఘములో అది ఏమై యున్నదని చూడవలసియున్నది. అప్పుడు దానిని ఆ మూడవ సంఘ కాలమునకు అన్వయించుచూ ఈ దినమునకు దానిని తీసికొనిరావలసియున్నది.

ఆ గాథ అంతయు సంఖ్యాకాండము 22వ అధ్యాయము నుండి 25వ. అధ్యాయము వరకు ఉన్నది. ఇశ్రాయేలు దేవునిచే ఎన్నుకొనబడిన ప్రజలని మనమెరుగుదుము. వారు ఆ దినపు పెంతెకోస్తులైయున్నారు. వారు రక్తము క్రింద ఆశ్రయించారు. వారందరు ఎర్ర సముద్రములో బాప్తిస్మమును పొందారు. ఆత్మలో పాడుచూ బయటకు వచ్చారు. ప్రవక్తియైన మిర్యాము, పరిశుద్ధాత్మ శక్తిలో వారు నాట్యమాడుచుండగా తంబుర వాద్యమును వాయించుచుండినది. ఆ ప్రయాణములో కొంత కాలమునకు తరువాత, ఈ ఇశ్రాయేలు పిల్లలు ఆమోయాబుకు వచ్చారు. మోయాబు ఎవరో మీకు జ్ఞాపకముండవచ్చు. తన స్వంత కుమార్తె ద్వారా కనిన లోతు కుమారుడు. లోతు క్రమములో అతడు అబ్రాహాము తమ్ముడి కుమారుడు. అందువలన ఇశ్రాయేలు, మోయాబు వారిరువురును బంధువులు, మీరు దానిని చూడవలయునని కోరుచున్నాను. మోయాబీయులు అంతవరకు (సత్యములో) జీవించినను లేకపోయినను సత్యమనునది వారికి బాగుగా తెలియును.

అందువలన ఇశ్రాయేలు మోయాబు సరిహద్దులకు వచ్చినప్పుడు, వర్తమానికులను పంపుచూ, 'మేము మీ సహోదరులము, మీ దేశములోనుండి వెళ్లుదము. మా ప్రజలు గాని, మా జంతువులు గాని దేనినైనను తినినయెడల ఆ నష్టమును మేము చెల్లించెదము'' అని చెప్పిరి. అయితే రాజైన బాలకు అధికముగా ప్రేరేపించబడినవాడాయెను. ఆ నీకొలాయితుల పెద్ద, ఇశ్రాయేలు సంఘమును తన దేశము ద్వారా, సూచన క్రియలతో, ఆశ్చర్యకార్యములతో పరిశుద్ధాత్మ నిరూపణలతో, దేవుని మహిమ నిండిన వారి ముఖ ప్రకాశములతో వెళ్లుటను ఇష్టపడలేదా. ఆ విధముగా వెళ్లనిచ్చిన తనవారిలో కొందరిని పోగొట్టుకొందునేమోనని తలంచాడు. అందువలన బాలాకు ఇశ్రాయేలును తన దేశములో నుండి వెళ్ళుటకు అనుమతించలేదు. నిజమునకు అతనికి ఎంత భయముగా ఉండినదనగా అతడు వెళ్లి ఒక బాడుగ ప్రవక్తయైన బిలామును పిలచాడు. అతనిని పిలచి దేవునికిని తనకును మధ్యవర్తిత్వము చేయమని, ఇశ్రాయేలును ఆశక్తులనుగా చేయుచు, ఆ సర్వశక్తి గలవాడు వారిని శపించునట్లు కోరుమని వేడుకొనెను. బిలాము, రాజకీయములో పాలు పొందుటలో ఆశక్తిగలవాడై, గొప్పవాడగుటకు ఆశించి, ఆ విధముగా చేయుటకు అంగీకరించెను. ఆ ప్రజలను శపించుటకై దేవునియొద్ద ప్రత్యుత్తరము పొందుటకై వెళ్లి ఆ విధముగా చేయుటకు ఆయన అనుమతిని కోరెను. దానిని చూచినప్పుడు మనతో ఉండు ఈనాటి నీకొలాయితులవలె వారు లేరా? వారి మార్గమునకు వెళ్లని ప్రతిఒక్కరిని వారు శపించుదురు.

బిలాము వెళ్ళుటకు దేవుని అనుమతిని కొరినప్పుడు, దేవుడు అతనిని త్రోసివేసెను. ఓ, ఎటువంటి (పాము) కాటది! అయినను బాలాకు, బిలామునకు ఇంకను అధిక బహుమానము లిచ్చుచు ఘనపరచి ఒత్తిడి చేసెను. అందువలన బిలాము దేవునియొద్దకు మరలా వెళ్ళెను. అయితే తన స్వంత ఇష్టముతో కాదు. దేవునియొద్దనుండి ఒక్క జవాబు చాలును. అతడు తొలగిపోవుటను దేవుడు చూడగా, అతనిని లేచి వెళ్ళమని చెప్పెను. వెంటనే అతడు తన గాడిదను సిద్ధపరచుకొని దూరముగా వెళ్లిపోయెను. అది కేవలము, దేవుడు అతని ఇష్టమును అనుమతించుచున్నాడని అతడు ఎరిగియుండవలసినది. కావున అతడు ఇరువది పర్యాయములు వెళ్లినను వారిని శపించలేకపోయెను. ఈ బిలాము వంటి ప్రజలు ఈనాడు ఎందరున్నారు, ఏ విధముగా ఉన్నారు. వారు ముగ్గురు దేవుళ్ల యందు విశ్వసించుచున్నారు. నామమునకు బదులుగా మూడు బిరుదులలో బాప్తిస్మము పొందుచున్నారు. అయినను బిలాముపై పంపినట్లే దేవుడు వారిపై ఆత్మను పంపుచున్నాడు. వారు ఖచ్చితముగా వాస్తవములో ఉన్నారని నమ్ముకొనుచూ వెళ్లుచున్నారు. వారు నిజమునకు ఖచ్చితమైన బిలామీయులు. బిలాము సిద్ధాంతమును చూడండి. ఏ విధముగానైనను వెళ్లుటకు వారిష్టపడిన మార్గములో చేయుదురు. వారు, ''మంచిది, దేవుడు మమ్ములను దీవించెను, అదంతయు బాగుగానే యున్నది'' అని చెప్పుదురు.

ఆయన మిమ్ములను దీవించెనని నేనెరుగుదును. నేను కాదనుట లేదు. అయితే అది బిలాముగైకొనిన సంస్థాగతమైన మార్గముగా ఉన్నది. అది దేవుని వాక్యమును వ్యతిరేకించును. అది అబద్ధపు బోధగా ఉన్నది.

కావున బిలామునుయొక్క ఆ విశాల మార్గములో, దేవునినుండి వచ్చిన ఒక దేవదూత తన మార్గములో నిలుచు వరకు వెళ్ళెను. అయితే ఆ ప్రవక్త (బిషప్పు లేక కార్డినలు, లేక అధ్యక్షుడు, మరెవరైనా కావచ్చు) ఆత్మీయ కార్యములకు గ్రుడ్డివాడయ్యాడు. గౌరవమును, మహిమను, ధనమును తలంచుట ద్వారా అక్కడ నిలచియున్న దూత తన ఖడ్గమును చేతపట్టియుండగా అతడు చూడలేకపోయాడు. అక్కడ ఆ పిచ్చిపట్టిన ప్రవక్తను నిలుపుటకు ఆ దూత నిలచాడు. ఆ చిన్న గాడిద ఆ దూతను చూచి, వెనుకకు, ముందుకు, లాగుచు చివరకు బిలాము కాలును ఆ రాతి గోడకు వేసి నలిపివేసినది. ఆ గాడిద ముందుకు వెళ్ళలేక నిలచిపోయినది. అతడు ముందుకు పోలేకపోయాడు. అందువలన బిలాము క్రిందికి దిగి ఆ గాడిదను కొట్టుటకు ప్రారంభించాడు. అప్పుడు ఆ గాడిద బిలాముతో మాట్లాడుటకు ప్రారంభించినది. దేవుడు ఆ గాడిదను ఒక భాషలో మాట్లాడుటకు అనుమతించెను. ఆ గాడిద సంకరమైనది కాదు. అది నిజ విత్తనముగా ఉన్నది. అది ఆ గ్రుడ్డి ప్రవక్తతో ఏమి చెప్పినదనగా, 'నేను నీయొక్క గాడిదనై, నమ్మకముగా నిన్ను మోయుట లేదా? అందుకు బిలాము, "అవును నిజమే నీవు నా గాడిదవు, ఇప్పటి వరకు నీవు నన్ను నమ్మకముగా మోసికొనిపోవుచున్నావు. నీవు నన్ను పోనీయకున్నయెడల, నిన్ను చంపియుందును." అని చెప్పెను. ఓహో! ఇది యేమిటి, ఒక గాడిద మాట్లాడుటయా? అది తమాషాయే. నేను ఆ గాడిద మాట్లాడుటను వినుచు దానికి నేను మరలా జవాబిచ్చుచున్నాను." అని బిలాము తలంచాడు.

దేవుడు ఎప్పుడును ఒక భాషలో మాట్లాడగలడు. బెల్తెషాజరు విందులో ఆయన మాట్లాడెను. అంతట పెంతెకోస్తు దినమున ఆయన మాట్లాడెను. ఈ దినమున ఆయన మరలా ఆలాగే మాట్లాడుచున్నాడు. అది త్వరలో వచ్చుచున్న తీర్పుకు హెచ్చరికగా ఉన్నది.

అంతట ఆ దూత బిలామునకు కనబడి, దేవునికి కోపము రప్పించినందుకు ఆ గాడిదను కాక అతనిని చంపియుండును. అయితే బిలాము తిరిగి వెళ్ళిపోవుటకు వాగ్దానము చేసినప్పుడు, దేవుడేది సెలవిచ్చెనో దానిని మాత్రము చెప్పునట్లు హెచ్చరించెను.

అందువలన బిలాము క్రిందికి దిగివెళ్లి పరిశుద్ధ బలుల కొరకు ఏడు బలి పీఠములను కట్టెను. మెస్సీయా రాకను సూచించుచు అతడొక పొట్టేలును వధించెను. దేవుని సమీపించుటకు చేయవలసినదేదో అతడు ఎరిగియున్నాడు. అతనికి ఆ నడుపుదల అంతయు తెలియును. అయితే శక్తిని గురించి అతనికి తెలియదు. అది ఇప్పటివలెనె యున్నది. నీకొలాయితులలో దానిని మీరు చూడలేరా? ఆ లోయలో ఇశ్రాయేలీయులు

అదే బలిని అర్పించుచు అవే కార్యములను చేయుచున్నారు. అయితే ఒక్కరు మాత్రము సూచనలను కలిగియున్నారు. ఒక్కరు మాత్రము దేవుని వారిమధ్య కలిగియున్నారు. విధానము నిన్నెక్కడకు తీసుకువెళ్లదు. అది ఆత్మీయ నిరూపణ స్థానమును గైకొనలేదు. అదియే నైసీయాలో జరిగినది. వారు బిలాము సిద్ధాంతమును ఉంచి దేవుని సిద్ధాంతమును త్రోసివేశారు. వారు తడబడిపోయారు. అవును వారు పడిపోయారు. వారు చచ్చిన వారయ్యారు.

బలి అర్పించిన తరువాత, బిలాము ప్రవచించుటకు సిద్ధపడెను. అయితే దేవుడు అతని నోటిని మూసివేశాడు. అతడు వారిని శపించలేకపోయాడు. అతడు వారిని దీవించాడు.

అందుకు బాలాకు ఎక్కువ కోపపడెను. అయితే బిలాము ప్రవచించుట ద్వారా చేయగలిగినదేదియు లేదు. ఆ ఆశీర్వాదము పరిశుద్ధాత్మచే పలుకబడినది. అందువలన ఇంకను ఆ లోయలో క్రిందికి వెళ్లమని బాలాకు బిలాముతో చెప్పెను. అప్పుడు వారి (ఇశ్రాయేలు) వెనుక ప్రక్క చూడగలరు. ఆ విధముగా శపించుటకు ఏదైనా మార్గమున్న దేమోనని చూడవచ్చును. బాలాకు ఉపయోగించిన ఆ తంత్రము ఈనాడు (సంస్థలు) ఉపయోగించు తంత్రముగా ఉన్నవి. ఆ గొప్ప సంస్థలు ఈ చిన్న మందను చూచుచున్నారు. వారి మధ్యలో జరుగు పొరపాటును చేపట్టి దానిని గురించి పెద్దగా మాట్లాడుటకు ప్రయత్నించుచున్నారు. ఇప్పటి నవ నాగరికులు పాపములో జీవించినను ఎవ్వరూ దానిని గురించి మరేమియు చెప్పరు. అయితే ఎన్నుకొనబడినవారిలో ఏ ఒక్కడు ఒక కష్టములో చిక్కుకొనినయెడల, ప్రతి పత్రిక దేశమంతటను చాటింపు వేయును. అది నిజము. ఇశ్రాయేలు తమ వెనుక భాగమును (శరీర స్థితిని) చూచుచున్నారు. స్తుతించుటకు యోగ్యము కాని ప్రక్కను వారు చూచుచున్నారు. అయినను వారి అసంపూర్ణతలోను, దేవుని చిత్తమును బట్టి, ఎన్నుకొనబడినవారి ద్వారా ఆ కార్యములు జరుగుచున్నవి. అవి కృపద్వారా జరుగుచున్నవే గాని, క్రియల ద్వారా జరుగుట లేదు. వారు పగలునందు మేఘ స్తంభమును, రాత్రియందు అగ్నిస్తంభమును కలిగియుండిరి. కొట్టబడిన రాతిని వారు కలిగియుండిరి, ఇత్తడి సర్పమును, సూచనలను, ఆశ్చర్యకార్యములను కలిగియుండిరి. వారు దేవునియందు గుర్తింపబడిరే గాని వారియందు కాదు.

దేవుడు ఏ మాత్రమును ఆ నీకొలాయుతుల **PHD**, లను **L.L.D** లను, **D.D** లను గౌరవించడు. వారి సంస్థలను గాని, వారి మానవ గొప్పతనమును గాని ఆయన గౌరవించడు. ఇశ్రాయేలు మధ్య నిరూపించబడిన వాక్యమున్నందున దేవుడు వారిని గౌరవించుచున్నాడు. నిశ్చయముగా ఇశ్రాయేలు చూచుటకు నాగరికతతో కనిపించదు. వారు ఈజిప్టునుండి, అక్కడ నిలువలేక వేగముగా వచ్చిన వారుగా ఉన్నారు. అయినను వారు ఆశీర్వదించబడిన ప్రజలుగా ఉన్నారు. 300 సం,.లుగా వారెరిగినదంతయు

మందలు మేపుటయే. వారు పొలములను కాపాడుకొనుచు, మరణ భయముతో కూడిన బానిసత్వమునందు ఆ ఈజిప్టు దేశస్థులు క్రింద ఉండిరి. అయితే ఇప్పుడు వారు విడుదల పొందిరి. వారు దేవుని పాలన క్రింద ఆశీర్వదించబడిన ప్రజలుగా ఉన్నారు. నిశ్చయముగా మోయాబు వారిపై తన దృష్టి ఉంచినది. మిగిలిన దేశములు కూడా అలాగే చేశారు. అదే విధముగా సంస్థలును ఆ చిన్నమందను చూచుచు, ఏ విధముగానైనను వారిని తమ సంస్థలలోకి ఈడ్చుటకు ప్రయత్నింతురు. లేకున్న వారు ఆ విధముగా రానియెడల వారిని నాశనము చేయుదురు.

ఇప్పుడు కొందరు నన్ను ఈ విధముగా అడుగవచ్చు, "సహో. బ్రాన్హాం మోయాబు సంస్థగా ఉన్నదని, ఇశ్రాయేలు ఆ విధముగా లేదని నీవు తలంచుటకు కారణమేమి? ఆ తలంపును ఎక్కడ పొందావు?" ఇక్కడ బైబిలులోనే ఆ తలంపు నాకు వచ్చినది. అదంతయు ఇక్కడ ముద్రించబడియున్నది. కథగా ప్రతిఒక్కటి పాత నిబంధనలో వ్రాయబడి, దానినుండి మనము నేర్చుకొనునట్లు బోధనగా వ్రాయబడియున్నది. అది ఇక్కడ సంఖ్యాకాండము. 23:8లో ఉన్నది, 'మెట్టల శిఖరమునుండి అతని చూచుచున్నాను. కొండలనుండి అతని కనుగొనుచున్నాను. ఇదిగో ఆ జనము ఒంటిగా నివసించును. జనములలో లెక్కింపబడరు." అక్కడే అది ఉన్నది. దేవుడు కొండలపైనుండి చూచుచున్నాడు. ఏదో ఒక లోయనుండి వారి చెడును చూచుచు, వారిని నాశనము చేయుట కాదు. దేవుడు తాను చూచుటకు ఇష్టపడిన విధముగానే చూచుచున్నాడు. తన ఉన్నతమైన ప్రేమనుండి, కృపనుండి చూచుచున్నాడు. వారు ఒంటిరిగా నివసించుచున్నారు. వారిని ఒక సంస్థగా మార్చుకొనలేదు. (సంస్థ అనగా కొన్ని సిద్ధాంతములకు లోబడునది.) వారికి రాజు లేడు. వారికి ఒక ప్రవక్త మాత్రము ఉన్నాడు. ఆ ప్రవక్త ఆత్మ (వాక్కు! రూపములో దేవుని తనయందు కలిగియున్నాడు. వాక్యము ప్రవక్తకు వచ్చినది. అంతట ప్రవక్తనుండి ప్రజలకు వెళ్లినది. వారు ఐక్యరాజ్య సమితికి చెందినవారు కారు. వారు ప్రపంచ సంఘ సమాఖ్యకు చెందినవారు కారు. వారు బాప్టిస్టులు, ప్రెస్బిటేరియనులు, దేవుని సంఘమునకో లేక మరొక దానికో చెందినవారు కారు. ఆ విధముగా ఉండు అవసరత వారికి లేదు. వారా దేవునితో ఐక్యతగలిగియుండిరి. వారికి ఎలాంటి ఆలోచన సభలనుండి, ఆలోచనలు అక్కరలేదు. వారి మధ్య వారు "యెహూవా సెలవిచ్చినది" అను దానిని కలిగియున్నారు. హల్లెలూయా!

ఇప్పుడు బిలాము దేవుని సమీపించు విధానమును తెలిసియున్నను ఒక ప్రత్యేకమైన శక్తితో దేవునినుండి ప్రత్యక్షత పొందినను, అతడు ఒక పొరపాటైన సమూహముతో బిషప్పుగా ఉన్నాడు. బాలాకుచే గౌరవింపబడుటకు అతడు చేసినదేమి? దేవుడు ఇశ్రాయేలీయులను మరణముతో మొత్తునట్లు అతడొక విధానమును చిత్రించాడు. సాతాను హవ్వను మోసపుచ్చుటను ఎరిగియుండినట్లే ఇది జరిగినది. (ఆమెను శారీరిక పాపములో పడునట్లు చేసినది) ఆ విధముగా దేవుడు తన మరణ శాసనమును

పాపమునకు ఎదురుగా ప్రకటించెను. బిలాము దానిని ఎరిగియున్నాడు. అందువలన ఇశ్రాయేలీయులు పాపము చేయు విధమును బిలాము ఎరిగియుండెను. ఏ విధముగానో దేవుడు వారికి, మరణమును విధించవలెను. అందువలన ఒక విధానమును ఏర్పరచి వారు పాపములో ప్రవేశించునట్లు చేశాడు. బయల్పెయోరు విందుకు వచ్చునట్లు వారిని ఆహ్వానించాడు. (వారితో కలసి ఆరాధించుటకు) ఇప్పుడు ఇశ్రాయేలు ఈజిప్టు పండుగలను చూచియుండిరి. అందువలన దానిని చూచుటలో తప్పుగా తలంచలేదు. (వారితో సహవాసము చేయుటలో ఏమున్నది. వారిని ప్రేమించుచున్నాము. లేకున్నవారిని ఏలా జయించగలము?) స్నేహముగా ఉండుట వలన ఎవరిని బాధించము. ఆ విధముగా వారు తలంచారు. అయితే ఆ కాముకులైన మోయాబు స్త్రీలు వస్త్రములు లేక నాట్యమాడుటకు ఆరంభించినప్పుడు వారు గింగురులు తిరుగుచు, రాక్ అండ్ రోల్ నటనమాడుచూ తిరిగిపోవుచుండగా, ఇశ్రాయేలీయులలో పాపము చెలరేగినది. ఆ విధముగా జారత్వములోకి ఈడ్వబడిరి. అప్పుడు దేవుని ఉగ్రత నలువది రెండు వేలమందిని హతము చేసినది.

దానినే కాన్‌స్టంటైన్ (రాజు) ఆ తరువాత వచ్చినవారు, నైసియా వెంబడి నైసియా ఆలోచన సభలో చేరారు. ఆ సమావేశములకు (conventions) దేవుని ప్రజలను ఆహ్వానించారు. అక్కడ సంఘము తినుటకు కూర్చున్నప్పుడు, ఆడుటకు లేచిరి, (సంఘ క్రమములలో చేరి, విందులు, వినోదములు చేయుచూ, క్రైస్తవ పేరులందు విగ్రహారాధన విందులను చేశారు.) అక్కడ సంఘము చిక్కుకున్నది. అక్కడ ఆమె వ్యభిచరించినది. అప్పుడు దేవుడు వెలుపలకు వెళ్లిపోయాడు.

**దేవుని వాక్యమునుండి ఏ మనిషియైనను వెనుదిరిగి, పరిశుద్ధాత్మను పొందుటకు బదులు ఒక సంఘములో చేరినయెడల అతడు మరణించును. మరణము! అతడు ఆ విధముగానే ఉండును. సంఘములో చేరకుడి. సంస్థలలో చేరకుడి. సిద్ధాంతములను పారంపర్యాచారములను గైకొనకుడి. వాక్యము మరియు ఆత్మయొక్క స్థానములో నిలచు మరిదేనినైనను అనుసరించకుడి. లేకున్న మీరు చచ్చినవారే. అంతటికిని ఇది చెందును. మీరు మరణించిన వారే. దేవునినుండి నిత్యత్వములో వేరైపోయారు!**

ఆనాటినుండి అదియే జరుగుచూ వచ్చుచున్నది. దేవుడు ప్రజలను విడిపించుచూ ఉన్నాడు. రక్తము ద్వారా వెలుపలకు వచ్చి, వాక్యముచే శుద్ధీకరించబడి, బాప్తిస్మపు నీళ్లద్వారా నడచి, ఆత్మచే నింపబడిరి. ఆ తరువాత ఆ ప్రేమ చల్లారిపోయినది. వారు సంస్థగా మారాలని కొందరు తలంచి ఆ విధముగా వారిని భద్రపరచుకొన తలంచారు. వారికొక పేరు సంపాదించుకొన తలంచారు. రెండవ తరములో వారు ఒక సంస్థగా స్థిరపడిరి. కొన్ని సమయములలో అంతకు ముందే ఆ విధముగా చేశారు. ఆ పై వారు దేవుని ఆత్మను కలిగియుండలేదు. కేవలము ఒక ఆరాధన విధానమును కలిగియుండిరి.

వారు ఆ విధముగా మరణించారు. వారు, సిద్ధాంతములతో, వారిని సంకీర్ణపర్చుకొనిరి. వాటిలో జీవము లేదు.

అందువలన బిలాము ఇశ్రాయేలీయులు వ్యభిచరించునట్లు చేశాడు. ఆ శారీరిక వ్యభిచారము, మత సంస్థలలో ఉన్న అదే ఆత్మయని మీకు తెలియునా? వ్యభిచరించు ఆత్మ, సంస్థయొక్క ఆత్మయని నేను చెప్పుచున్నాను. జారత్వములన్నియు, వాటి స్థలమును అగ్ని గుండములో కలిగియున్నవి. సంస్థను గురించి దేవుడు తలంచునది అదియే. అవునండి. ఆ వేశ్య, దాని కుమార్తెలు, అగ్నిగుండములో పడవేయబడుదురు.

సంస్థలు దేవునివి కావు. అవి ఎలా ఉండవు. ఉండుటకు వీలులేదు. అది ఒక తప్పుడు ఆత్మగా దేవుని ప్రజలను వేరుపరచుచు అధికారములలోనికి లాగునదైయున్నది. అందువలన అది ఒక దుర్మాతయై ప్రజలను వేరుచేయుచున్నది. దానినే సమావేశములు, సంస్థలు చేయుచున్నవి. ఆ విధముగా సమకూడుటలో వారు, దేవుని వాక్యమునుండి తమ్మును వేరుపరచుకొని, వారికై వారు, ఆత్మీయ వ్యభిచారమును తెచ్చుకొనుచున్నారు.

ఆ కాన్‌స్టంటైన్ రాజు వారికి ప్రత్యేక విందులను ఏర్పాటు చేసెను. ఆ విందులు పురాతన విగ్రహారాధన విందులై క్రొత్త పేరులలో సంఘమునుండి తీయబడినవి. లేక కొన్ని సందర్భములలో క్రైస్తవ హక్కులు తీయబడి, విగ్రహారాధన ఉత్సవాలతో దూషించబడు చున్నది. అతడు సూర్యదేవుని ఆరాధనను గైకొని దేవుని కుమారుని ఆరాధనగా మార్చెను. డిసెంబరు 21వ తేదీలో ఉత్సవము నడుపుటకు బదులుగా దానిని డిసెంబరు 25లో ఉంచెను. డిసెంబరు 21వ తారీఖులో వారు సూర్యదేవుని ఆరాధించెదరు. ఆ విధముగా డిసెంబరు 25. దేవుని కుమారుని జన్మదినముగా పిలువబడెను. అయితే ఆయన (దేవుని కుమారుడు) ఏప్రిల్ నెలలో జీవము వచ్చు దినములలో జన్మించెనని మనమెరిగి యున్నాము. డిసెంబరు నెలలో కాదు. వారు అష్టారోతు పండుగను తీసికొని ఈస్టరు పండుగగా పిలిచిరి. ఈస్టరు పండుగ క్రైస్తవులు ప్రభువు మరణ పునరార్ధనములను కలిగియుండునదై యున్నది. నిజమునకు ఆ దినము ఒక విగ్రహారాధన పండుగగా అష్టారోతునకు చేయునదై యున్నది.

వారు సంఘములలో బలిపీఠముల నుంచిరి. అక్కడ వారు విగ్రహముల నుంచిరి. వారు ప్రజలకు అపోస్తలుల సిద్ధాంతము అని పిలువబడు దానిని ఇచ్చిరి. అయినను మనము అటువంటి దానిని బైబిలులో కనుగొనలేము. వారు పూర్వీకులను ఆరాధించు విధానమును ప్రజలకు నేర్పించి, రోమను కాథలిక్ సంఘమును ప్రపంచములో ఒక గొప్ప ఆత్మీయ సంఘముగా చేసిరి. ప్రతి అపరిశుద్ధ పక్షి ఆ గూటిలో ఉన్నది. మరియు ప్రొటస్టెంటు వారును వారి సంస్థలలో అవే కార్యములు చేయుచున్నారు.

S. దానియేల్ సంపత్ కుమార్
డోర్ నెం: 147, తిరునిలై కాలని,
విచూర్ పోస్ట్, చెన్నై-600103




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**

*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*

*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260